


8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 07 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో..

సింగూరు నినాదం

- సింగూరు ప్రాజెక్టు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం
- మండలాలకు పూర్తిస్థాయిలో చేరని సాగునీరు
- కాల్వల నిర్మాణంపై ఆయా పార్టీల ప్రచారం
- ఓటర్లను ఆకర్షించుకునేందుకు పార్టీల ముమ్మర ప్రయత్నాలు



నవతెలంగాణ జోగిపేట

ఉమ్మడి మెదక్ జిల్లాకు తలమానికమైన సింగూర్ ప్రాజెక్టు అందోలు నియోజకవర్గం ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా మారింది. కాల్వల నిర్మాణంపై ఆయా పార్టీల ప్రచారం చేస్తున్నాయి. నేటి వరకూ మండలాలకు పూర్తిస్థాయిలో చేరని సాగునీరు చేరడం లేదు. సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయి. సింగూరు నినాదంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు రైతులు, ఓటర్లను ఆకర్షించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అందోలు నియోజకవర్గంలోని పుల్కల్ మండలం సింగూర్ వద్ద 1978 ఫిబ్రవరి 17న కర్ణాటక ముఖ్యమంత్రి డి.దేవరాజ్ ఆర్స్ శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని 4 వేల మంది కూలీలతో 8 ఏండ్లలో పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పుల్కల్, రాయికోడ్, మునిపల్లి మండలాల పరిధిలోని 54 గ్రామాలు నీట మునిగాయి. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, 523.600 మీటర్లతో ఎత్తుతో ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన వారికి పునరావసం కింద ఇండ్లు మంజూరు చేయగా, భూములు కోల్పోయిన నష్టపరిహారాన్ని అందించారు. అందోలు నియోజకవర్గ పరిధిలో నిర్మించిన సింగూర్ ప్రాజెక్టు జంటనగరాల దాహార్తిని తీర్చేందుకు మాత్రమే పని చేస్తోంది. 30 ఏండ్లుగా హైదరాబాద్,

2లో...

కార్మికవర్గ పురిటిగడ్డ పటాన్‌చెరులో..

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

- ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- మల్లికార్జున్‌కు బీఫామ్ అందజేత



నవతెలంగాణ-పటాన్ చెరు

కార్మికవర్గ పోరాటాల పురటి గడ్డ పటాన్‌చెరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన జొన్నలగడ్డ మల్లికార్జున్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఇస్నాపుర్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం అధ్యక్షతన సీపీఐ(ఎం) పటాన్ చెరు నియోజకవర్గ వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై.. మల్లికార్జున్‌కి బీ-ఫామ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం)ను ప్రజలు, కార్మికులు గెలిపించాలని కోరారు. ప్రజా ఉద్యమాలను, ప్రజల గొంతుకను శాసనసభలలో వినిపించేందుకు మల్లికార్జున్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రజలు, కార్మిక, రైతులు, మహిళలు, విద్యార్థుల సమస్యల మీద అనేక పోరాటాలు చేసిన అనుభవం కలిగిన వ్యక్తిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే తన ఎజెండాగా పోరాటం చేస్తున్న మల్లిఖార్జున్‌ను ప్రజలు ఆదరించాలన్నారు.పేదల భూములు కాపాడాలని, కాలుష్యాన్ని అరికట్టడంలో, మెట్రో రైలు కోసం, నియోజకవర్గ సమగ్ర అభివద్ధి సాధనకై అనేక పోరాటాలు నిర్వహించిన సీపీఐ(ఎం)కు మాత్రమే ఓటు అడిగే నైతిక హక్కు ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు, మెదక్ జిల్లా కార్యదర్శి ఏ మల్లేష్, సీనియర్ నాయకులు వాజిద్ అలీ, నరసింహారెడ్డి, పాండురంగారెడ్డి, రామచందర్, రాజయ్య, నాగేశ్వరరావు, వివిధ పరిశ్రమల కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది

- కొత్త ఓటర్లు తొలి ఓటు అనుభూతి పొందాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ - మెదక్

యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది అని, కొత్త ఓటర్లు తొలి ఓటు అనుభూతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో యువ ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థి హామీ పత్రంను అందచేసి, విద్యార్థి తల్లితండ్రులతో ఓటు వేయిస్తామని హామీ

2లో...



అందరూ ఓటు వేసేలా చైతన్యం చేయాలి



అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత నోడల్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రవాణా శాఖ, పరిశ్రమలు, డి డబ్ల్యు ఓ తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

2లో...

కేసీఆర్, మోడీ పాలనకు చరమగీతం పాడాలి

2లో...



అక్రమంగా తరలిస్తున్న బెల్లం సీజ్

2లో...



ఎమ్మెల్యేకు మద్దతుగా కుటుంబీకుల ప్రచారం

2లో...



అందరూ ఓటు వేసేలా చైతన్యం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. పిడబ్ల్యుడి ఓటర్ల మార్కింగ్ చేసిన లిస్టు మేరకు పోలింగ్ కేంద్రాల వారిగా పిడబ్ల్యుడి ఓటర్లకు ఎంత మందికి రవాణా సౌకర్యం అవసరమో రెండు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని పి.డబ్ల్యూ డి అధికారికి సూచించారు. 80 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, ఓటరు జాబితాలో మార్కింగ్ కలిగిన దివ్యంగ ఓటర్లు తమ ఇంటి నుండే ఓటు వేసే వెసులుబాటు ఉన్నందున అవసరమైన వారు పోస్టల్ బ్యాలెట్ కు (12 - డీ) బీ.ఎల్.ఓ లకు అందజేసెలా చర్యలు తీసుకోవా లన్నారు. 40 శాతానికి మించి వైకల్యం కలిగిన దివ్యంగులకు మాత్రమే ఇంటి నుండి ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న వర్కర్లు, వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు 712 పరిశ్రమలలో 712 ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. రేపటినుండి స్పెషల్ మొబైల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని పోలింగ్ స్టేషన్ వారిగా పిడబ్ల్యుడి ఓటర్లకు ఈవీఎం వీవీ ప్యాట్ పై ఓటింగ్ వేయడం పై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని తెలిపారు. సీనియర్ సిటిజన్స్, పిడబ్ల్యుడి, థర్డ్ జెండర్, కార్మికులు, తదితర ఓటర్లందరూ వంద శాతం ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ నగేష్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శివలింగయ్య, డి డబ్ల్యుఓ సంధ్యారాణి, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బెల్లం సీజ్

నవతెలంగాణ-జహీరాబాద్

బెల్లం, పటికను అక్రమంగా తరలిస్తుండగా జహీరాబాద్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. జహీరాబాద్ ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్గోల్ చౌరస్తా వద్ద ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కలిసి సోమవారం ఉదయం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కేఏ56 7607 అనే నెంబర్ గల ఐచర్ వాహనంలో 400 బస్తాల బెల్లం పౌడర్, 10 కిలోల పటిక పట్టుబ డింది. ఒక్కో బస్తాలో 30 కిలోలు మొత్తంగా 12000 కిలోల బెల్లంను కర్ణాటక నుంచి జహీరాబాద్ వైపు అక్రమంగా తరలిస్తుండగా.. అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. వాహన తనిఖీల్లో ఎస్సైలు రమేష్ రెడ్డి, రమేష్, గిరి, అంజయ్య, విశ్వనాథ, హెడ్ కానిస్టేబుల్స్ యాదయ్య, హలీం, ప్రభు, కానిస్టేబుల్స్ శంకర్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు ప్రతీరోజు వివిధ గ్రామాలు, కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం కూడా ప్రచారాన్ని చేపట్టారు. గత పదేండ్ల కాలంలో నియోజక వర్గంలో చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, కూతురు కోలాన్ రాజేశ్వరి చంద్రశేఖర్ రెడ్డి, చిన్న కోడలు పల్లవి విక్రమ్ రెడ్డి, తమ్ముడి కుమారులు గూడెం సంతోష్, రెడ్డి గూడెం సందీప్ రెడ్డిలు ప్రతి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

పత్రం అందిజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశలకంటే భారత దేశంలో ఎక్కువ యువత ఉందని, నూతన యువ ఓటర్ దేశానికి, ప్రజాస్వామ్యానికి పునాది వంటి వారని అన్నారు. ఓటును నిర్లక్షం చేయరాదని, యువత చైతన్యం కావాలని, రాజకీయ నిర్ణయాధికారం యువతదే అని తెలిపారు. ఓటు అమ్ముకోవడం నేరమని, నూతన ఓటరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని దేశాన్ని గెలిపించాలన్నారు. 80 ఏళ్ల నిండిన వారికి, వికలాంగులు ఇంటి వద్దే నుంచి ఓటు హక్కును వినియోగించే వెసులుబాటు కల్పించిందన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంత, భాష లాంటి తారతమ్య భేదాలు లేకుండా ఓటు వేయాలని తెలిపారు. డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే, ఏదైనా పిర్యాదులు ఉంటే సీ విజిల్ ఆప్ లో పిర్యాదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబర్ 1950 ఫోన్ లో పిర్యాదు చేయవచ్చని, అలాగే నామినేషన్ వేసిన అభ్యర్థి యొక్క పూర్తి సమాచారం కేవైసీ ఆప్ లో లభ్యవుతుందని ఈ ఆప్ ను, ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లు నవంబర్ 25 వరకు ఓటరు సమాచార స్లిప్స్ ను పంపిణీ చేస్తామని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పోటోతో ఉన్న ఓటరు కార్డు తో పాటు మరో 13 రకాల గుర్తింపు కార్డ్ లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ స్టేషన్ కి తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, డిడబ్ల్యులుఓ బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, విద్యార్థులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో సింగూరు నినాదం

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్ జంటనగరాల ప్రజల దాహార్తిని తీరుస్తూ వచ్చింది. ప్రాజెక్టు చెంతనే ఉన్నా చుక్క నీరు అందుకోలేని పరిస్థితి అందోలు ప్రజలకు దాపురించింది. అందోలు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలకు సింగూర్ ప్రాజెక్టు ఎన్నికల నినాదంగా మారింది. ప్రాజెక్టు పూర్తయిన నాటి నుంచి సింగూరు జలాలు నియోజకవర్గ ప్రజల హక్కు అనే నినాదాంతో 1985, 1986లో ఉద్యమం మొదలైంది. జోగిపేటకు చెందిన మెదక్ మాజీ ఎమ్మెల్యే దివంగత శేరి లక్ష్మారెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు డాకూరి గాలయ్యల నేతృత్వంలో జోగిపేటలో 45 రోజుల పాటు గాంధీపార్కు ముందు నిరాహర దీక్ష చేపట్టారు. ఎన్నికలకు ముందు ప్రధాన



పార్టీల అభ్యర్థులు సింగూర్ నినాదంతో ఓటర్ల ముందుకు వేళ్లడం, దీక్ష శిబిరాలను ఏర్పాటు చేసుకోవడం కొనసాగుతూ వచ్చింది. 2003లో మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ నేతృత్వంలో 102 రోజుల పాటు దీక్ష చేపట్టారు. అప్పటి సీఎల్పీ నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహాప్రస్థానం పాదయాత్ర సందర్భంగా జోగిపేటలో కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సింగూర్ కాలువల నిర్మాణ పనులకు రూ. 89.99 కోట్లను మంజూరు చేసి 2005, 2006లో వైఎస్ఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. 2014లో కాలువల ద్వారా నీటిని మాజీ ఉప ముఖ్యమంత్రి సీ.దామోదర్ ట్రయల్ రన్ నిర్వహించి నీటిని వదిలారు. ఇదే విషయంలో అప్పటి కేంద్ర మంత్రులుగా ఉన్న కెసిఆర్, ఆలే నరేంద్ర కృషితోనే కాంగ్రెస్ నిధులను విడుదల చేసిందని ప్రకటించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అప్పటి టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాబూమోహన్, చంటి క్రాంతి కిరణ్ కాల్వలు నిర్మించి, చెరువులను నింపారు. నియోజకవర్గంలోని చెరువుల్లో కూడికతీత పనులు చేపట్టారు. ఎట్టకేలకు నియోజకవర్గ పరిధిలో 40వేల ఎకరాలకు సాగునీరు అందించే చర్యలు చేపట్టారు. సింగూరు నీటిని సెద్యానికి అందించిది తామేనంటూ ఎవరికి వారు చెప్పుకుంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు

కేసీఆర్, మోడీ పాలనకు చరమగీతం పాడాలి

జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకురూరి మురళి

నవతెలంగాణ- చేగుంట

మత విద్వేషం, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను చిత్తుగా ఓడించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ ఆధ్వర్యంలో బస్సుయాత్ర నిర్వహించారు. సోమవారం బస్సుయాత్ర చేగుంటకు చేరింది. పట్టణ కేంద్రంలోని మెదక్ రోడ్ గాంధీ చౌరస్తా నిర్వహించిన సమావేశంలో జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి, హెచ్.సి.యు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకు పోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరిట అడ్డూ అదుపులేని అవినీతి జరిగింద న్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందన్నారు. నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం, నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు కార్పొరేట్లకు జేబులు నింపుతుందన్నారు. చిన్నస్థాయి రైతులు, రైతు కూలీల బతుకులు అధ్వానంగా మారాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 15 లక్షలు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు 16లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు.మోడీ విధానాలను 9 ఏళ్లుగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త నైనాల గోవర్ధన్, ప్రొపెసర్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మట్టమనిషి పాండురంగరావ,ప్రదిప్, రామకృష్ణ, సంధ్య, సౌజన్య, పుష్ప, గౌస్, బాలు, రాము, వినయ్, మహిపాల్, నర్సిములు, భాను, రమేష్, రాజు పాల్గొన్నారు.

నాలుగుసార్లు ఎమ్మెల్యేగిరి

- నాలుగు అడుగుల జాగలేదు మరి..
- గజ్వేల్ సైదయ్య జీవితం అతి సాధారణం

నవ తెలంగాణ. గజ్వేల్

ఏకంగా వరుసగా నాలుగుసార్లు గజ్వేల్ శాసనసభ్యులుగా ఎస్సీ రిజర్వేషన్ నుంచి గెలిచి రికార్డు సాధించారు. కానీ నాలుగు అడుగుల జాగ కూడా ఆయనకు లేక పోయింది. పెద్దలు సంపాదించిన భూమిని కూడా కాలువలో కోల్పోయింది. ప్రభుత్వమిచ్చిన ప్లాట్ కూడా దక్కలేకపోయింది. ఒక్కసారి శాసనసభ్యులుగా ఎన్నికైన నాలుగు తరాలు కూర్చుని కుటుంబ సభ్యులు తినేలా కూడబెట్టుకుంటారు. గజ్వేల్ సైదయ్య మాత్రం పెద్దల సంపాదించిన భూమి సైతం ప్రభుత్వాలు లాగేసుకున్నాయి. కనీసం ఆయన కుటుంబాన్ని కూడా ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సైదయ్య తల్లిదండ్రులు సంపాదించిన పూరి గుడిసెను ఆయన కోడలు మరమతులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన నిరుపేద ఎస్సీ కుటుంబాని చెందిన గజ్వేల్ సైదయ్య గ్రామంలో దొరల వద్ద పాలేరుగా చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. గజ్వేల్ ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ స్థానం కావడంతో ఆ గ్రామంలో అగ్రవర్ణాల ఇంటి వద్ద పని చేసేవారు. ఈ నేపథ్యంలోనే అగ్రవర్ణాల ప్రోత్సాహంతో 1962లో కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1967, 1972, 1978 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో 1983, 1985లో ఓటమి పాలయ్యారు. రాజకీయాలకు వచ్చిన చాలామంది నాయకులు నాలుగు తరాలు తినేలా సంపాదన చేస్తున్న ఆ కాలంలో సైతం ఈయన నాలుగడుగులు జాగ కూడా ఎక్కడ సంపాదించలేకపోయారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే దివంగత సైదయ్య 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆ వ్యక్తి ఆదర్శానికి నిలువు దట్టమని చెప్పాలి. ఎలాంటి ఆపాటాలకు తావు లేకుండా సాధారణ జీవితంతో ముందుకు సాగారు. నాలుగు సార్లు గెలిచిన నాలుగు అడుగులు చాలా లేకపోవడంతో పాటు కనీసం అసెంబ్లీకి వెళ్లాలంటే కూడా ఆ రోజుల్లో ఇస్కలారిపై వెళ్లి సభలకు సమావేశాలకు పాల్గొనే వారిని ఆయన సమకాలీకులు ఇప్పటికే చెప్తుంటారు. ఆయనతో పని చేసిన చాలామంది ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయల ఆస్తులను కూడబెట్టి ఉన్నారు. భర్త అడుగుజాడల్లోనే అతి సాధారణ జీవితాన్ని సాయమ్మ సైతం ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదరణ లేకుండా చనిపోయారు. 1989 లో సైదయ్య చనిపోయారు. ఆ తర్వాత సాయమ్మ చనిపోయింది. ఇప్పటికీ ఆయన వారసులు సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. తాతలు ముత్తాతలు సంపాదించిన ఇంటిని కొంత మరమతులు చేసుకొని సైదయ్య, సాయమ్మ జ్ఞాపకార్థం అందులోనే ఉంటున్నారు. అప్పట్లో గజ్వేల్, తూప్రాన్, ములుగు, జగదేపూర్, వర్గల్ మండలాలు నియోజకవర్గంలో ఉండేటివి. మండలాలకు గ్రామాలకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేదా ఇతరుల సాయంతో సైకిళ్లపై గ్రామాలకు వెళ్లి సమస్యలు తెలుసుకునేవారు. చేతిలో చెత్తిరి పట్టుకొని గ్రామాలకు వెళ్లి ఇంటి ముందున్న అడుగు మీద కూర్చొని మంచి చెడ్డలు అరుచుకునేవారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిలు సైదయ్యను చాలా అభినందించేవారు. తిరుమల తిరుపతి దేవస్థానం కి సభ్యునిగా, లీడ్ క్యాంపు సభ్యులుగా దశాబ్దాల కాలంగా పనిచేశారు. ఆస్తులను సంపాదించుకోవాలని సైదే ఈనాడు కూడా దృష్టి పెట్టలేకపోయారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో సైదేకు మిగిలింది పెద్దలు సంపాదించిన ఇల్లు మాత్రమే. ప్రస్తుతం రాజకీయాల్లో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే కోట్ల రూపాయలు కూడబెట్టుకుంటున్నారు. ఆ రోజుల్లో సైదయ్య పరిస్థితి భిన్నంగా ఉండేది. హైదరాబాద్ ప్రాంతంలో హౌసింగ్ సొసైటీ ద్వారా సైదేకు ఇంటి స్థలం కూడా అప్పట్లో ప్రభుత్వం కేటాయించింది. ఆయన అక్కడనే కొంతకాలం ఉన్నప్పటికీ తర్వాత రాజకీయ పరిస్థితులు మూలంగా అది కూడా దక్కలేకపోయింది.



దీనికోసం ఆయన దత్తపుత్రుడు కొడకన కృష్ణ చాలావరకు ప్రయత్నం చేసి విలవించుకున్నారు. అతను కూడా అనారోగ్యంతో 1996లో మరణించారు. మిగతా కుటుంబ సభ్యులను ఆర్థికంగా విద్యావంతంగా తీర్చిదిద్దేందుకు సైదయ్య కోడలు కమల అనేక కష్టాలు అనుభవిస్తూ ముందు సాగుతుంది. తాత తండ్రి పేరును నిలబెట్టేందుకు పదేళ్ల క్రితం కృష్ణ కుమారుడు కిరణ్ కుమార్ కు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఆ కుటుంబానికి ఒక ఆధరువు దొరికింది. కృష్ణ రెండవ కుమారుడు వేణుగోపాల్ కు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. కూతురు కీర్తన ఎమ్మెస్సీ, బీఈడీ పూర్తి చేసింది. మూడో కుమారుడు శైలేష్ పంచాది కార్యదర్శిగా స్థిరపడ్డారు. తన పిల్లలు విద్యావంతులు కావడం వల్ల ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని సైదయ్య కోడలు కమలమ్మ నవతెలంగాణ తో చెప్పారు.

కాల్వ కాటేసింది.... కన్నీరు పెట్టిన కమలమ్మ

కొండపోచమ్మ కాలువ లో మాభూమి పోయింది. కాల్వ కాటేసిందని కన్నీరు పెట్టారు. ప్రభుత్వం మాత్రం ఆదుకోలేకపోయింది. ప్రభుత్వం ఎప్పటికైనా ఆదుకోవాలని ఆమె కోరారు. 2006లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రు.30 వేల ఆర్థిక సాయం, పెన్షన్ సైదయ్య సతీమణి సాయమ్మ వచ్చింది తప్ప మిగతాది ఏమీ లేదు. 1976లో మా మామకు అక్కడి ప్రభుత్వం గజ్వేల్ పట్టణంలో ఇంటి నిర్మాణం కోసం సుమారు 8 గుంటల స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. కానీ ప్రభుత్వం హద్దులు చూపలేక ఈ స్థలాన్ని ఇప్పించాలని సాయమ్మ రేవని అధికారుల చుట్టూ తిరిగి తిరిగి 2017 ఆగస్టు 11న చనిపోయారు. మా మామయ్య గజ్వేల్ కు నాలుగుసార్లు ఎమ్మెల్యే పని చేసిన నయా పైసా జేబులో పెట్టుకోలేదని ఆమె చెప్పారు. ప్రజలకు మంచి పని చేశారు తప్ప ఆయన గురించి ఆలోచించుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం సాధారణ జీవితాన్ని గడిపిన సైదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని మనమందరం విజ్ఞప్తి చేద్దాం.

దశారులను నమ్మొద్దు



వ్యవసాయ అధికారిణి స్రవంతి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మనోహరాబాద్ మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దండుపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధరనిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ సీఈవో దినేస్, సిబ్బంది దశరథ, రాజుగౌడ్, యాదగిరి, సెంటర్ ఇంచార్జ్ రమేష్, ఏఈవో నరెందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి పట్టణంలోని 1వ వార్డు నుంచి 5వ వరకు జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి , ఎంపిపి సబిత రవీందర్, ముఖ్య నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లకు కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యోగి, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కందారి నవీన్, యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, ఏఎంసి మాజీ ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఫరీద్, గణేష్, జీవన్, సీనియర్ నాయకులు శ్రీపతి రావు, నరసింహ చారీ, మైలారం నర్సింలు, సిడ్డిరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతికి పట్టం కట్టండి



మెదక్ మున్సిపల్ ఛైర్మెన్ చంద్రపాల్

నవతెలంగాణ-మెదక్

పదేళ్ల పాలనలో సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి పద్మకు పట్టం కట్టాలని మెదక్ మున్సిపల్ ఛైర్మెన్ చంద్రపాల్, వైస్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్‌లు కోరారు. సోమవారం మెదక్ పట్టణంలోని 6వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ ఆరవ వార్డు కౌన్సిలర్ రాగి వనజఅశోక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో పట్టణాలు, పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మెదక్ జిల్లా కేంద్ర ఏర్పాటుతో పాటు నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, రైల్వే స్టేషన్, జిల్లా గ్రంథాలయ సంస్థ, ఎంసిహెచ్ ఆసుపత్రి, రైతు బజార్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కళాశాల వంటి ఎంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బట్టి జగపతి, కౌన్సిలర్ లు బొద్దుల కృష్ణ, ఆర్కె శ్రీను, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి



మున్సిపల్ ఛైర్మెన్ బొంది రాఘవేందర్‌గౌడ్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువస్తూ నిరుపేద ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అలాగే పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని తూప్రాన్ మున్సిపల్ ఛైర్మెన్ బొంది రాఘవేందర్‌గౌడ్ కోరారు. సోమవారం మున్సిపల్ పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఛైర్మెన్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్, గడప దేవెందర్, మామిడి వెంకటేష్, బుక్క అజయ్‌కుమార్, కౌన్సిలర్ కొడిప్యాక నారాయణగుప్త, సత్తార్, పట్టణ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారి, మల్లేష్, బైరం సత్యలింగం, చంద్రారెడ్డి, సామల అశోక్, ఉపెందర్, శ్రీదర్‌చారిలు పాల్గొన్నారు.

మాటల గారడి సీఎంను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-టేక్మాల్ : మాటల గారడి సీఎం మాటలు నమ్మి మూడవసారి మోసపోద్దని బీజేపీ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాబు మోహన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎక్లాస్పూర్ గ్రామంలో తొలి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల నుంచి బిజెపిలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను తన సొంత నిధులుగా చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కేసీఆర్ ను ఓడించాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎల్లుపేట రాజు, ఎల్లంపల్లి నాగరాజు, బాలరాజులు ఉన్నారు.

టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలి

8న కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తా

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ టికెట్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నలుగురం దరఖాస్తు చేసుకున్నామన్నారు. అయితే నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఎవరిని సంప్రదించకుండా అధిష్టానం ఏకపక్షంగా ఆవుల రాజిరెడ్డికి టికెట్ కేటాయించడం సరైంది కాదన్నారు. టికెట్ పొందిన ఆవుల రాజిరెడ్డి ఇప్పటివరకు స్థానిక నాయకులను సంప్రదించకపోవడం బాధాకరమన్నారు. రాజిరెడ్డి ఎకపక్షంగా కాంగ్రెస్ నాయకులను ప్రచారం చేసుకోవడం వెనుక పలు అనుమానాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా ఉన్న రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీని నాశనం చేసే విధంగా కుట్ర పన్నుతున్నారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల ,కార్యకర్తల కోరిక మెరకే తాను ఈ నెల 8వ తేదీన కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు అంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు సురేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, ఉదయ్ కుమార్, దేవి సింగ్ లింగం, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయిస్తే భయపడేది లేదు

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు జీవన్ రావు, సురేందర్ గౌడ్



నవతెలంగాణ-మెదక్

ఎన్నికల నియమావళి పేరిట కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తే భయపడే పరిస్థితి లేదని కాంగ్రెస్ నేతలు జీవన్ రావు, సురేందర్ గౌడ్ మండిపడ్డారు. సోమవారం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కార్యక్రమంలో భాగంగా రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి అన్ని రకాల అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రజాదరణ చూసి ఓర్వలేని జిల్లా మంత్రి హరీశ్ రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి తమపై పలు అక్రమ కేసులను నమోదు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ముందుకు వెళ్ళనీకుండా కుట్రలు పన్నుతూ వాస్తవ ఆధారాలు లేకుండా తమపై కేసులు పెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను బైండోవర్ల పేరుతో భయపెడుతున్నారని, ఎవరు ఆందోళనకు గురికావద్దని న్యాయస్థానంలో తెల్చుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి కేవలం కాంగ్రెస్ నేతలకేనా, బీఆర్ఎస్ నేతలకు వర్తించదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కండువాలు వేసి జాయినింగ్ చేస్తున్నారని ఫిర్యాదు చేసినా పోలీసులు, ఎన్నికల అధికారులు కేసులు పెట్టడం లేదన్నారు. తమ త్యాగాల పునాదుల మీద ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వేల కోట్లు సంపాదించుకున్నారరని ఆరోపించారు. ప్రజల్లో ఓటు అడిగే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయారన్నారు. పద్మ దేవేందర్ రెడ్డి అవినీతిని నిర్మూలించడానికి రోహిత్ వచ్చారని, డిసెంబర్ 3వ తేదీన కాంగ్రెస్ జెండా మెదక్‌లో ఎగురబోతుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ శేఖర్, నాయకులు స్వామి నాయక్ ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కురుమలకు పెద్దపీట

కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ మల్లేశం



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం కురుమ కులస్తుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి హాజరు కాగా ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్సీ ఎగే మల్లేశం కురుమ కులస్తులనుద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కురుమల అభివృద్ధికి ఎంతో పాటుపడిందన్నారు. కురుమలకు గొర్రెలను పంపిణీ చేసి వారి ఆర్థిక అభివృద్ధి పెంపుదలకు కృషి చేసిందన్నారు. సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. నర్సాపూర్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో కురుమ కులస్తుల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఆరెకరాల భూమి కేటాయించి రూ.40 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, రాష్ట్ర నాయకులు అశో గౌడ్, పైడి శ్రీధర్ గుప్తా , కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం, కురుమలు శ్రీశైలం యాదవ్, నాగేష్ యాదవ్, ఎంపీపీ నర్సింలు, కురుమలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

ప్రజలు తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం శివంపేట మండల పరిధిలోని దంతాన్ పల్లి , కొంతాన్ పల్లి, గుండ్లపల్లి, దొంతి తదితర గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటువేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారానికి వచ్చిన ఆవుల రాజిరెడ్డికి ఆయా గ్రామాలలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు సువాసిని రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు అండ కేసీఆర్

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ ఉద్యమంలో దివ్యాంగుల పాత్ర మరువలేనిదని, వారిని గుర్తించిన సీఎం కేసీఆర్ వారికి కొండంత అండగా నిలిచారని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్‌లోని మాయ గార్డెన్‌లో నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులపై చిన్నచూపు చూశాయని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. రాబోయే ప్రభుత్వంలో అర్హత ఉన్న దివ్యాంగులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల సహకార సంఘం చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మెదక్ టౌన్ దివ్యాంగుల అధ్యక్షులు నసీర్, దివ్యాంగుల విద్యార్థుల జేఏసీ చైర్మన్ విజయ్ కుమార్, దివ్యాంగుల సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మక్కరాజుపేటలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ కవిత విశ్వేశ్వర్, మైనార్టీ యువ నాయకులు ఎండి జానెద్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జింక శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మెదక్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో పాటు యువకులు బీఆర్ఎస్ అభ్యర్థికి పద్మాదేవేందర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం హవేలిఘనపూర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పేకాట ఆడితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-రేగోడు

మండలంలో ఎక్కడైనా పేకాట ఆడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రాజయ్య అన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుపడితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

నవతెలంగాణ

4 నామినేషన్ దాఖలు



నవ తెలంగాణ-సిద్దిపేట

సోమవారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు తెలిపారు. నామినేషన్ వేసిన వారు వరకోలు శ్రీనివాస్, సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన వారని, ఎక్కలదేవి లింగం సిద్దిపేట పట్టణానికి చెందిన వారని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గుంటి రవి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కామర్స్ అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న గుంటి రవి ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక పట్ల తోటి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా గుంటి రవి మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు, మధు, బి.విద్యాసాగర్, కే శ్రీధర్, పరశురాములు, ఈ.కవిత, కే. స్వప్న, బి.చంద్రమోహన్, బి. అనూష, జి.సంపత్ ఉన్నారు.

ఎమ్మెల్యే రసమయి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు డప్పుచప్పుల్లు, బతుకమ్మలు, బోనాలు, పూలతో ఘనస్వాగతం పలికారు. లక్ష్మీపూర్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే రసమయి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కీస శేఖర్ రెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచులు బోయినిపల్లి నర్సింగరావు, గన్నమనేని అనిత, ముక్కీస తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నుంచి నరసింహులుకు ప్రశంస పత్రం



నవ తెలంగాణ-సిద్దిపేట

చిగురు మళ్ల శ్రీనివాస్ రచించిన శతకాలలోని అమ్మ శతకం నుంచి పద్యాలు శ్రావ్యంగా అలపించిన వీడియో చిత్రీకరణ చేసి పంపినందుకు తనకు ప్రపంచ సాహిత్య వేదిక తానా నుంచి ప్రశంస పత్రం అందుకున్నానని కవి, గాయకుడు కొమురవెల్లి నరసింహులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం, వంద తెలుగు సంఘాల ఆధ్వర్యంలో వందే విశ్వమాతరం 100 దేశాలలో శాంతి సద్భావన యాత్ర నిర్వర్తిస్తున్న సందర్భంగా అమ్మ శతకం నుంచి పద్యాలు శ్రావ్యంగా అలపించి పంపించగా ప్రశంసా పత్రం వచ్చినట్లు తెలిపారు. చిగురుమల్ల శ్రీనివాస్, నారాయణ గురువుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త ప్రభాకర్ రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో తిరిగి గులాబీ జెండా ఎగరవేస్తామని, మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి భారీ మెజార్టీ రావడం ఖాయమని జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు తీపి రెడ్డి మహేష్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములుతో కలిసి పద్మనాభునిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై తిరిగి గులాబీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు స్వామి చరణ్, రవితేజ, మహేందర్, వాదర్ రహెమన్, పరమేష్ ఉన్నారు.

ఎమ్మెల్యే గెలుపుకు ఎంపీపీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గెలవాలని సోమవారం హుస్నాబాద్ ఎంపీపీ మానస సుభాష్ పొట్లపల్లి గ్రామంలో స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ హుస్నాబాద్ అన్ని రంగాలలో అభివృద్ధికి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను మరోసారి గెలిపించుకుందామన్నారు.

కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ అని, ఆ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులకు చీకటి రోజులు తప్పవని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. దూళ్మిట్ట మండలం లోని కూటిగల్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెడ్డ్యా నాయక్ తండా, కూటిగల్, హనుమ తండా,దుబ్బ తండా, కొండాపూర్, బెక్కల్, భైరాన్ పల్లి,గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని సైతం పనంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. రైతు బీమా, రైతుబంధు, దివ్యాంగులకు 6000, వృద్ధాప్య పింఛన్ 5000,తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇచ్చేందుకు మేనిఫెస్టో పెట్టారన్నారు. అంతకుముందు హనుమ తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని అడ్డుకున్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయితీ నిధులు 25 లక్షలు వెంటనే చెల్లించాలని, రైతు రుణమాఫీ చేయాలని ఫ్లెక్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్,పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి,జనగామ నియోజకవర్గ మైనార్టీ ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ ఆరిఫ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఆకుల యాదగిరి, మహిళా మండల అధ్యక్షురాలు కర్ర అరుణ, సర్పంచులు దోమ బాలమణి బాలకృష్ణ, ధారావత్ శివలాల్,జాలోత్ రేణుక కాల్ రామ్, సుజాత శ్రీనివాస్, రేఖ శ్రీనివాస్, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, నాగపల్లి సవిత చంద్రశేఖర్, ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి, మాజీ జడ్పిటిసిలు నాచగోని పద్మ వెంకట్ గౌడు,పేరం బిక్షపతి పాల్గొన్నారు

నేడే ఈటల రాజేందర్ నామినేషన్


నవతెలంగాణ-వర్గల్

గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మంగళవారం వేసే నామినేషన్‌కు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పూదరి నందన్ గౌడ్ పేర్కొన్నారు. వర్గల్‌లో సోమవారం ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపును ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయడంతో పాటు వారి అవినీతి, అక్రమాలను దృష్టికి తేవాలని తెలిపారు. రూ.లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దుస్థితిని ప్రజలకు వివరించాలన్నారు.

మీకు తెలుసా !

మెతుకుసీమకు గర్వ'కరణం'

- ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన ప్రజలు
- పదేళ్లు పంచాయతీరాజ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి హోదాలో సేవలు



నవతెలంగాణ - మెదక్

ఎమ్మెల్యేగా ఐదుసార్లు గెలిచి, పదేళ్లు మంత్రి పదవిలో కొనసాగి ప్రజలకు నిస్వార్థ సేవలందించిన కరణం రాంచందర్‌రావు మెతుకుసీమకు గర్వకారణంగా కీర్తిగడించారు. మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కరణం రాంచందర్‌రావు సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే, మంత్రి హోదాలో ప్రజలకు సేవలందించారు. 1972లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కరణం తరువాత 1983, 1985, 1994, 1999లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలుపొందా రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో తెలుగుదేశం ప్రభు త్వంలో దివంగత సీఎం ఎన్టీ రామారావు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు హయాం లో పదేళ్ల పాటు పంచాయతీరాజ్, ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. 2002లో కరణం రాంచందర్‌రావు మరణించగా, తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కరణం భార్య ఉమాదేవి టీడీపీ నుంచి గెలుపొందారు. ఆయన కుటుంబ వారసులెవరూ 2004 తరువాత రాజకీయాలపై ఆసక్తి కనబర్చక పోవడంతో కరణం రాంచందర్ రావు రాజకీయ ప్రస్థానం రెండు దశాబ్దాల క్రితమే ముగిసిపోయింది.

దివ్యాంగులమంత ఏకమై మంత్రి హరీష్ రావు అండగా ఉందాం

రాష్ట్రవికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట

దివ్యాంగుల అంత ఏకమై బీఆర్ఎస్ పార్టీకి, మంత్రి హరీష్ రావుకి అండగా ఉందామని రాష్ట్రవికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసు దేవ రెడ్డి అన్నారు. సిద్దిపేట కొండమల్లయ్య గార్డెన్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతు సిద్దిపేటలో మూడు వేల మంది దివ్యాంగ లబ్ధిదారులు ఉన్నారనీ, సీఎం కేసీఆర్, హరీశ్ రావు లకు కృతజ్ఞత భావంతో రావడం సంతోషమన్నారు. హరీశ్ రావును లక్ష 50వేల మెజారిటీకి ప్రచార కర్తలం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన బతుకులు దుర్భరంగా ఉండేవని, తెలంగాణ వచ్చాక వెలుగు వచ్చిందనీ, పింఛన్ మనకు అండగా ఉందన్నారు. బీఆర్ఎస్ అండగా ఉండగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇచ్చే హామీలు వద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 4 వేలు ఫించన్ అదే తెలంగాణ వస్తే 6 వేలు ఇస్తుందన్నారు. జడ్పి చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ ఆలోచన శక్తి బాగుంటే మన లక్ష్యం సిద్ధిస్తుందనీ, ఉచితంగా బైక్స్ పంపిణీ మంత్రి పెద్ద మనసుతో చేశారని, అండగా ఉండి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే తమ మద్దతు

నవతెలంగాణ-నంగునూరు



మండలంలోని రాజగోపాల్‌పేట గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కే తమ మద్దతు ప్రకటించి తీర్మాన పత్రాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. గ్రామ అధ్యక్షులు బాలచారి, నాగరాజు, క్రిష్ణ,గౌరయ్య, కులపెద్దలు, సంఘ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కమాల్ షరీఫ్, రంగు రాజు గౌడ్ జాజల చందు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీపలో కరివేపాకులా వాడుకున్నారు

- సిద్ధాంతాలను పాతరేసిన రాష్ట్ర, జిల్లానాయకత్వం
- ఓడిపోయే వారికి టిక్కెట్ ఇవ్వడం బాధాకరం
- పార్టీ సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి పదవికి రాజీనామా
- మీడియా సమావేశంలో జనార్దన్ రెడ్డి, సందీప్ రమాకాంత్

నవతెలంగాణ - మెదక్



బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడి పని చేస్తే రాష్ట్ర, జిల్లా నాయకత్వం సిద్ధాంతాలను పాతరేసి కరివేపాకులా వాడుకొని వదిలేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్ రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సందీప్ రమాకాంత్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి ఆర్ఎస్ఎస్‌లో పనిచేసి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన తాను ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. 2020లో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. తన స్థాయిని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా పదవిని కట్టబెట్టినట్లు తెలిపారు. మూడేళ్లుగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సొంత డబ్బులను ఖర్చుపెట్టి నిబద్ధతతో కష్టపడి పనిచేసినట్లు తెలిపారు. సభలు, సమావేశాలు, పాద యాత్రకు, జిల్లా కార్యాలయ నిర్వహణకు లక్షల్లో డబ్బులను ఖర్చుపెట్టినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ స్వార్థపూరిత ఆలోచనతో తమ నుంచి లక్షల్లో డబ్బులను ఖర్చు చేయించినట్లు తెలిపారు. ఎవరు ఎక్కువ డబ్బులిస్తే వారికే వంత పాడే నైజం ఉన్న గడ్డం శ్రీనివాస్ పార్టీని ఎదగనీయకుండా వ్యవహరించినట్లు తెలిపారు. పార్టీకి నష్టం కలిగేలా ప్రవర్తిస్తున్న గడ్డం శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ 65 మంది మండల, జిల్లా స్థాయి ముఖ్య నాయకులతో కలిసి రాష్ట్ర కమిటీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోలేదన్నారు. ప్రతీ సారి ఎన్నికల్లో ఎవరో ఒకరు కొత్త వ్యక్తులు వస్తున్నారని, పార్టీలో పట్టు దొరకక ఓడిపోయి వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ లో పనిచేసి జెడ్పీటీసీ పదవులను అనుభవించి మూడు నెలల క్రితం బిజెపిలోకి వచ్చిన పంజ విజయ్ కు టిక్కెట్ ఇవ్వడం బాధాకరమన్నారు. టిక్కెట్ రాకముందు, వచ్చిన తరువాత ఎవరు పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. బిజెపి మేనిఫెస్టో ఇప్పటివరకు విడుదల చేయలేదని, ప్రచారం చేయలేదని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం సరిగ్గా లేకపోవడంతో ఎన్నికల్లో బిజెపి గెలిచే పరిస్థితి లేదనే విషయం స్పష్టం అవుతోందన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన నాయకులను అనగదొక్కే ప్రయత్నం చేశారని, ఆత్మ గౌరవాన్ని సంపుకొని జిల్లా అధ్యక్షుడి సమక్షంలో పని చేయడం ఇష్టం లేక పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. బిజెపికి పార్టీ సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ పదవికి, యువ మోర్చ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమతో పాటు యువ మోర్చ ముఖ్య నాయకులు రాకేష్ రెడ్డి, నవీన్ గౌడ్, రాజు, కార్తీక్, సాత్విక్, శ్రీశైలం, లింబాద్రి తో పాటు పలువురు బిజెపి పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

భారత మహిళల ఫుట్బాల్ పోటీలకు భాగ్యమ్మ ఎంపిక

అభినందిందించిన జిల్లా కలక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ - మెదక్



భారత మహిళల ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి భాగ్యమ్మ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం అభినందించారు. గత నెల 15 నుండి నవంబర్ రెండో తేదీ వరకు బెంగుళూరులో నిర్వహించిన జాతీయస్థాయి కర్ణాటక ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఫుట్బాల్ క్రీడాకారిణి భాగ్యమ్మ పాల్గొని అందులో మంచి ప్రతిభ కనబరిచినట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగరాజు తెలిపారు. భాగ్యమ్మ జట్టు రెండో స్థానంలో నిలపడంతో పాటు ఏప్రిల్ 1 నుండి మొదలయ్యే భారత మహిళల ఫుట్బాల్ పోటీలకు ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం భాగ్యమ్మ ఫుట్బాల్ కోచ్ గా మెదక్ లో చిన్నారులకు శిక్షణ ఇస్తునట్లు తెలిపారు.

మండలంలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-తొగుట



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని తొగుట సిఐ.కమలాకర్ అన్నారు. సోమవారం ఈ నెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపేట,పెద్ద మాసంపల్లి, తొగుట మండల కేంద్రంలో తొగుట ఎస్ఐ లింగం, బేగంపేట ఎస్ఐ అరుణ్, కేంద్ర బలగాలతో, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

మండలంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి హరీష్ రావు కు గతంలో కంటే ఎక్కువ మెజారిటీ గెలుపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. తిమ్మాయిపల్లి గ్రామంలో హరీష్ రావుకు లక్ష యాభై వేల మెజారిటీ రావాలని పోచమ్మ గుడిలో పూజలు చేసి ప్రచారం చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 100 ఓట్ల ఇంచార్జ్‌లు సిద్దిపేటలో బుక్కులు పంపిణీ చేస్తూ బీఆర్ఎస్‌కే ఓట్లు వేయాలని కోరారు. మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డిని గెలిపించాలని

నవతెలంగాణ-మద్దూరు



సీపీఎం పార్టీ అభ్యర్థి మోకు కనకా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం సీపీఎం పార్టీ మద్దూరు మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాడు దొరలకు భూసాములకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి, ఎర్రజెండా అనునిత్యం పేద ప్రజల కోసం కార్మికుల కోసం రైతుల కోసం విద్యార్థుల కోసం సబ్బండ వర్గాల అసలు పరిష్కారం కోసం పోరాడింది సీపీఎం పార్టీ అని అన్నారు. పేదల పక్షం అయినా సీపీఎం అభ్యర్థి మోక కనకా రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, నాయకులు జక్కుల ఎల్లయ్య, కొండూరు ఎల్ల స్వామి, నారదాసు కనకయ్య, చొప్పరి స్వామి, బేజాడి మల్లారెడ్డి, కోల్పుల శీను, సాయిలు పాల్గొన్నారు.

పొన్నంను గెలిపించుకుందాం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌ని చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆరు గ్యారంటీలను గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చిన పొన్నం ప్రభాకర్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపత్ పాల్గొన్నారు.

అంగన్వాడీలో పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-చేర్యాల



పట్టణ కేంద్రం లోని అంగడిబజార్ లోని 11వ అంగన్వాడీ సెంటర్‌లో అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి గణేష్, అనూష అబ్బాయి గగన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్లేట్స్, గ్లాసులు, పిల్లలు ఆడుకునే బిల్డింగ్ బ్లాక్స్, బొమ్మలు అంగన్వాడీ సెంటర్‌కు బహుమతిగా గగన్ తల్లిదండ్రులు అందజేసినట్లు అంగన్వాడీ టీచర్ తెలిపారు. సెంటర్‌లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మరింత క్రమశిక్షణతో ప్రీ స్కూల్, ఆట, పాటలు, విద్య నేర్చుకుంటారని తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పర్, రాజమణి, గర్భిణీలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-సదాశివపేట



సోమవారం నాడు సదాశివపేట పట్టణంలోని వార్డు 14 లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ రాయపాడ్ రమేష్ ఆధ్వర్యంలో మొదటగా వార్డులోని గడి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో మాజీ రాష్ట్ర బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మంతూరి అనిల్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తామని జగ్గారెడ్డి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారు ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, రవీందర్, రాజు, మల్లేష్ గౌడ్, సురేష్ గడిల, యాదగిరి, కళ్యాణ్, రామ్, అంజి, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రజాకాల పాలనే

నవతెలంగాణ-మిరుదొడ్డి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వస్తే రజాకాల పాలన వస్తుందని దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మీరుదొడ్డి మండలం లింగుపల్లి, మల్లుపల్లి పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి రైతు వ్యవసాయ పొలానికి నీరు అందించడానికి మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి కూడవెల్లి వాగు వద్ద చెక్‌లను నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరుకు ముత్యాము రెడ్డికే సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రము 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఎక్కడ సంక్షేమ పథకాలు అందించిందో చెప్పాలన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇల్లు, భూమిలేని దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి ఎక్కడ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, హర్షత్, మహేందర్ రెడ్డ , జోగ్గారి భాస్కర్, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను భూస్థాపన చేస్తాం

నవ తెలంగాణ-గజ్వేల్



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ధర్నా చౌకు వద్ద మాదిగల యుద్ధ బేరి సభలో మంత్రి హరీష్ రావు ఎస్సీ వర్గీకరణము చేస్తామని చెప్పడము మాలల ఆత్మగౌరవంపై దెబ్బతీయడమే అని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నిరుడు స్వామి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాల మాదిగలు ఐక్యముంటే ఈ రాష్ట్రంలో దళితుల చేతికి రాజ్యాధికారం వెలుతుదని భయంతోనే ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల, మాదిగలను విడదీస్తున్నారన్నారు.

కొత్త ప్రభాకరన్నదే గెలుపు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో పక్కా గెలుపు మెదక్ ఎంపీ , బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిదేనని, ప్రతి పక్ష నాయకుల మాటలు నమ్మి ఓటేసి మోసపోవద్దని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధవి, రాంరెడ్డి, సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని పద్మనాభుని పల్లి గ్రామంలో కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వానికి పట్టం కట్టాలని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దనీ గత ఉపఎన్నికల మాదిరిగా మరోసారి మనం మోసపోవద్దనీ సూచించారు. ఈ ప్రచారంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పండరి రాజా లక్ష్మణ్ రావు, ఉపసర్పంచ్ మీస మల్లయ్య, గ్రామ అధ్యక్షులు ముక్కపల్లి మహేందర్, మాజీ సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్, గన్నెబోయిన సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

ఇంటింటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-మద్దూరు



కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి ఉన్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో ఎన్నికల సమన్వయ ప్రచార కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ లేవన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలక్షన్ కమిటీ సభ్యులు గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, ఎంపీటీసీ సత్య కల ఆనందం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మంద సుమన్, ఉప సర్పంచ్ మనోహర్, పీఏసీఎస్ డైరెక్టర్ కొండ అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సాయిలు, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చేట్కూరి తిరుపతి పాల్గొన్నారు

ప్రత్యర్థుల ఎత్తుగడలను తిప్పి కొట్టాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ప్రత్యర్థుల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తిప్పి కొట్టాలని, ఎవరికి ఎలాంటి అవకాశం ఇవ్వద్దని బీఆర్ఎస్ యువనాయకులు ఇంద్రనీల్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా 4,5,6,7 వ వార్డు బూత్ కమిటీ, సమన్వయ కమిటీ ముఖ్య నాయకులతో ఇంద్రనీల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలను అప్రమత్తంగా ఉంచాలని, ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లతో మమేకమై, మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, పట్టణ అధ్యక్షుడు అన్వర్ , వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి , చిట్టి గోపాల్ రెడ్డి, పేరుక భాగ్యరెడ్డి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-సిద్దిపేట

ఉన్నత విద్యాశాఖ ఆదేశాలనుసారము 2023-24 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పీజీ కోర్సులలో 55 శాతం మార్కులతో పాసై ఉండాలనీ(ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం సరిపోతుంది), నెట్, సెట్, పీహెచ్‌డి ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుననీ, ఈనెల 8వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడుననీ, గురువారం కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించబడుననీ తెలిపారు. రాజనీతి శాస్త్రం 1, అర్థశాస్త్రం 1 ఖాళీలు ఉన్నాయనీ, సమాచారం కోసం కళాశాలను సంప్రదించాలని తెలిపారు.

వృద్ధులతో కలిసి బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -జగదేవపూర్



మండల పరిదిలోని వట్టిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇంచార్జ్ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ సోమవారం ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు రచర్ల నరేష్, ఇంచార్జ్ రాధాకృష్ణ శర్మలు వృద్ధులను పక్కన కూర్చోబెట్టుకొని బాగున్నారా అంటూ హక్కును చేర్చుకున్నారు. ఇంటి ఇంటికి తిరిగి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ బాలేశంగౌడ్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు సంతోష్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు జశ్వంత్ రెడ్డి, బాల్ రెడ్డి, విజేందర్, రమేష్, భాస్కర్, నరేష్, కాశిం పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో సతీష్ కుమార్ హ్యాట్రిక్ కాయం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎమ్మెల్యేగా మరోసారి గెలుపొంది హుస్నాబాద్‌లో హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో సర్పంచ్ తరాల లతా మహేందర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. మీర్జాపూర్ అంటే బీఆర్ఎస్ అనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవలని పీఏసీఎస్ సిఈఓ గంగారెడ్డి కోరారు. సోమవారం రాంపూర్ గ్రామంలో వాగుగడ్డ వద్ద ఉన్న పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేష్, సెంటర్ ఇంఛార్జి స్వామి, కనకరాజు రైతులు, హమాలీ కార్మికులు ఉన్నారు.

నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగయువతను విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి విమర్శించారు. సోమవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్ఎస్ పార్టీనీ, కేసీఆర్‌నీ ఓడించడానికి విద్యార్థి, నిరుద్యోగులు సిద్ధం కావాలన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు కాలేదని, ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేశారన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చ రమేష్, కౌన్సిల్ సభ్యులు చాట్ల సమ్మయ్య, నాయకులు తిరుపతి, వినయ్ వర్ధన్, శ్రవణ్,రాజేందర్ పాల్గొన్నారు.

కొమ్మూరి విజయం కోసం కార్యకర్తలు పనిచేయాలి



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి, గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా దూళ్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో ఎలక్షన్ బూత్ కమిటీ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అవినీతి పాలన సాగించిందన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాంగనే 6 గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెట్క్యారి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచులు జీవన్ రెడ్డి, మేక మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనెపల్లి పరశురాములు, కనకయ్య, రాజు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



ప్రజాసంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని లింగంపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి అండగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ దోమల కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అరుణ్, గ్రామ సర్పంచ్ మంగ రేణుక నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ కనకయ్య, తోగుట ఎంపీటీసీ రమేష్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్, వెంకాట్రావ్ పేట మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు ఐలయ్య, గ్రామ అధ్యక్షులు అబిత్ పాల్గొన్నారు.

బీఆర్ఎన్ పాలనలో ప్రజలకు దుర్భర స్థితి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ ఆరోపణ

నవతెలంగాణ-బెజ్జంకి

బీఆర్ఎస్ పాలనలో నాయకులు వ్యవహరించిన తీరువల్ల ప్రజలు దుర్భర దుస్థితికి చేరుకున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి దామోదర్ పార్టీ కార్యాలయ వద్ద పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరునా ఆర్థికంగా లబ్ధి చేకూర్చే పనులు చేపట్టి, లబ్ధి చేకూరని పనులను అర్ధాంతరంగా నిలిపి వేసిన ఘనత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌దని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అందరికి సమన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి, జనాగం శంకర్, మంకాల ప్రవీణ్, మనాల రవి, పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సోమ రాంరెడ్డి, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

ఈవీఎం మిషన్ల గోదాం చుట్టూ స్ట్రీట్ లైట్‌లు అమర్చాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం పక్కనే నిర్మించిన ఎలక్షన్ గోదాంలో అదనంగా రూ.2.20 కోట్ల వ్యయంతో నిర్మించిన మొదటి అంతస్తు గోదాం ముందు భాగంలో కమిషనింగ్ గదిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జే .పాటిల్ పరిశీలించారు. గోదాం చుట్టూ స్ట్రీట్ లైట్‌లు అమర్చాలని అధికారులను ఆదేశించారు. మైదానంలో మొక్కలు నాటాలన్నారు. నియోజకవర్గాల వారీగా నిర్మించిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ వసతుల లోపాలు ఉంటే సరిచూసుకోవాలన్నారు. ప్రతి గదికి పేర్లను పెట్టాలని, ఎలక్షన్ ప్రక్రియలో కౌంటింగ్ పూర్తికాగానే ఇవిఎం మిషన్లను ఈ గోదాంలో భద్రపరచాలని అధికారులకు సూచించారు. చిన్నచిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్స్ సూపరిండెంట్ రామేశ్వర్, డిటి ఎలక్షన్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, ఆర్ అండ్ బి ఈఈ రాములు, డిఇ వెంకటేష్ ఉన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఏసిపి మడత రమేష్

నవతెలంగాణ-రాయపోల్



ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రం రాయపోల్‌లో కవాతు నిర్వహించినట్లు గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం కేంద్రం, అనాజీపూర్ గ్రామంలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 871266 7100 కు లేదా డయల్ 100 కు కాల్ చేసి చెప్పాలన్నారు. తొగుట సీఐ కమలాకర్, ఎస్సై రఘుపతి, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

నవతెలంగాణ-కోహెడ



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, హుస్నాబాద్ నియోజవర్గ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చెసేందుకు కృషిచేస్తానని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వరుకోలు, రాంచంద్రాపూర్, ఎర్రగుంటపల్లి, వింజపల్లి, చంచల్‌చెర్వుపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలలో పూలమాలలు, డప్పుచప్పుల్లతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించేందుకు మూడవసారి గెలిపించాలన్నారు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, ఫ్యాక్స్ ఛైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, యూత్ అధ్యక్షులు జాలిగాం శంకర్, నాయకులు వట్టిపల్లి మాధవరెడ్డి, జనరల్ సెక్రెటరీ పెరుగు నరేందర్ రెడ్డి, మెతుకు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్, రేవోజు రాజమౌళి, గొట్టం మధు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

స్థానికేతర ముత్తిరెడ్డిని గెలిపిస్తే భూకబ్జాలు అవినీతి చేశాడు

వడ్లకు మద్దతు ధరపై రూ.500 బోనస్

జనగామ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి

నవతెలంగాణ -కొమురవెల్లి



రెండుసార్లు స్థానికేతరుడైన ముత్తిరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గంలో భూకబ్జా అవినీతికి పాల్పడి కోట్లు కొల్లగొట్టాడని జనగామ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మండలం కేంద్రంతో పాటు రసులాబాద్, రాంసాగర్, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు స్థానికేతరుడు గెలిచి నియోజకవర్గాన్ని పూర్తిగా దోచుకున్నారని, బీఆర్ఎస్‌పార్టీ మరోసారి స్థానికేతరునికే అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పీటీసీ కొండల్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ ఎంపీపీ పర మేశ్వర్, ఆగంరెడ్డి, మహాదేవుని శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు తురాయి నవీన్, వల్లాద్రి అంజిరెడ్డి, జంగని రవి, శిక నర్సింలు, ప్రసాద్ , గంగుల అయిలయ్య, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ భర్తపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

నిరసనగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ఎంపీటీసీ భర్త పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డిపై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా స్థానిక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేసిన వారిని విస్మరించి..అభివృద్ధి పేరునా తన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారిన దోపిడీదారులను ప్రక్కన చేర్చుకుని, నేడు రాజీనామా చేయాలని ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని మధుసూధన్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి కవ్వంపల్లికి ప్రజల్లో పెరుగుతున్న అదరణను ఓర్వలేక ఎమ్మెల్యే రసమయి సహనం కోల్పోయి వ్యవహరించడం ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతారని మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.

దుబ్బాకలో మూడు నామినేషన్లు



నవ తెలంగాణ-దుబ్బాక

అసెంబ్లీ స్థానానికి సోమవారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక ఎన్నికల అధికారి గరిమా అగ్రవాల్ తెలిపారు నామినేషన్ వేసిన వారిలో పెద్ద గుండవెల్లి గ్రామం నుంచి రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ గౌటి మల్లేష్, .లింగుపల్లి గ్రామం నుంచి పెద్దలింగన్నగారి ప్రసాద్ స్వతంత్ర అభ్యర్థిగా, అప్పనపల్లి గ్రామం నుంచి వేముల వెంకట ప్రసన్న ధర్మ సమాజ్ పార్టీ నుంచి నామినేషన్ వేశారని ఆమె తెలిపారు.

హుస్నాబాద్‌లో మూడు నామినేషన్‌లు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం ఐఓసీ కార్యాలయంలో మూడు నామినేషన్‌లు వేశారు. పొట్లపల్లి గ్రామానికి చెందిన బోయిని సదన్ మహారాజ్ ధర్మ సమాజపార్టీ, హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల రవీందర్ గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా, కట్కూర్ గ్రామానికి చెందిన కాశవేణి సమ్మయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక కేంద్రంలోని 14,17,18 వార్డుల్లో బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఇంచార్జ గుండు భూపేష్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, పులిగారి కల్పన ఎల్లం, కౌన్సిలర్ ఆస యాదగిరి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి, హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

చైర్ పర్సన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక : బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరు . కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 15,17,18 వార్డుల్లో వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఆమె వెంట కౌన్సిలర్లు ఆస సులోచన, పల్లె మీనా,పులిగారి కల్పన, ఎంగారి స్వప్న, లొంక రాజవ్వ, బట్టు యాదమ్మ ఉన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మల్కాపూర్, గొల్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే జగారెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కృప కుమార్, పీఏసీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, అనిల్, దేవయ్య, రాజు, మహేష్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్‌కు మద్దతుగా ప్రచారం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో గల 171, 172, 176 పోలింగ్ బూత్ పరిధిలో సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఈ ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పదేండ్ల నుంచి చింతా ప్రభాకర్ ప్రజా సేవలో ఉండి.. చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిల్ల మల్లన్న, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వ నాథం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ యూత్ ప్రెసిడెంట్ బిట్ల ప్రేమ్, సున్నం కిరణ్, మాజీ కౌన్సిలర్ నల్ల జయ రాములు గౌడ్, చింత ఆదర్శ్, కొత్త గొల్ల సోమశేఖర్ యాదవ్, అయూబ్, చింతరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు రూ.15,000 ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

శ్రీకాకుళానికి చెందిన భూపతి ఈశ్వరరావు ఉపాధి కోసం 20 ఏండ్ల క్రితం బొల్లారం వచ్చి వెంకట్‌రెడ్డినగర్ కాలనీలో నివాసముంటు న్నాడు. అయితే రోజువారీగా శనివారం కంపెనీకి వెళ్లిన అతను.. దారి మధ్యలో మద్యం సేవించి అక్కడే రోడ్డుపైన పడుకున్నాడు. తెల్లవారే సరికి అక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కోసం రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

- మిగతా వాటిపై విచారణ తర్వాత చర్యలు : డీఎల్‌పీఓ
- కూల్చివేయకపోతే బుల్డోజర్లు దింపుతాం : మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి టీ.నందీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని పోచారం గ్రామంలో అక్రమ ఇండ్ల నిర్మాణాలను అధికారులు జేసీబీలతో సోమవారం కూల్చివేశారు. పోచారం గ్రామ శివారులో గల సర్వే నెంబరు 62లో చిన్న వాగు వెంబడి ఉన్న ప్రభుత్వ భూమి బఫర్ జోన్‌లో నిర్మిస్తున్న పదిహేను అక్రమ ఇండ్లను డీఎల్‌పీఓ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలు అని తెలియగానే వెంటనే కూల్చివేశామన్నారు. ఇంకా 15 ఇండ్ల వరకు నిర్మాణంలో ఉన్నాయని.. గతంలో అవి ఆర్మీ జవాన్‌కు కేటాయించినట్టు చెబుతున్నారని.. రేపటిలోగా వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులకు ఇవ్వాలని, డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో విచారించిన



అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.

కూల్చివేయకపోతే బుల్డోజర్లు దింపుతాం :మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్

చిన్న వాగు వెంబడి ప్రభుత్వ భూమి బఫర్ జోన్‌లో అధికార పార్టీ నాయకుడు.. అతని అనుచర గణం అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులకు ఇవ్వజూపేందుకు చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలి. లేనియెడల బుల్డోజర్లతో కూల్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది.

కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడతాం



నవతెలంగాణ-కొండాపూర్

కాంగ్రెస్ పార్టీ నమ్మితే గోసపడతాం అని.. మరోమారు బీఆర్ఎస్‌నే ప్రజలు ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, మన బీం ఫౌండేషన్ ముఖీమ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన జీవితం ప్రజాసేవకే అంకితం అన్నారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేశారని.. ప్రతీ ఇంటి ంటికి పథకాలను అందించారన్నారు. అనంతరం ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలు స్వరాష్ట్రంలో నిజమయ్యాయన్నారు. గత ప్రభుత్వాలు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. కాబట్టి నిత్యం ప్రజా సేవలో ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏం. విటల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, శివలీల జగదీశ్వర్, పల్లె రాందాస్, నర్సింలు, ప్రకాశం,సత్యానందం, ప్రేమానందం, ప్రవీణ్, రవి, రాజు, శేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

60 ఏండ్ల పాలనలో చేసిందేమీ లేదు

నవతెలంగాణ-వట్‌పల్లి

60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి చేసిందేమీ లేదని.. కాంగ్రెస్ అంటేనే నయవంచన, మోసానికి చిరునామా అని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎంపీ బీబీ పాటిల్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ బిక్షపతిలు విమర్శించారు. మండల కేంద్రంలోని వెంకట కాజా ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో సోమ వారం నిర్వహించిన జంగం వీరశైవ లింగయ్యతు ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాతనే జంగం వీరశైవ లింగాయత్ సంఘాలకు గుర్తింపు వచ్చిందరన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలోనే లింగయత్‌ల అభివృద్ధి సాధ్యమని ఎంపీ బీబీ పాటిల్ తెలిపారు. ఈ ఎన్నికల్లో వీరశైవ లింగాయతుల పూర్తి మద్దతు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు ప్రకటించి భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జైపాల్



రెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటేసి క్రాంతి కిరణ్‌ను గెలిపించాలని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ మటన్ బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పత్రి కృష్ణవేణి. జెడ్పీటీసీ పత్రి అపర్ణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీ రావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సపనాదేవ్ చేరికతో బీఆర్ఎస్‌కు మరింత బలం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు మాజీ ఎంపీపీ, మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు సపనాదేవ్ చేరికతో బీఆర్ఎస్‌కు పటాన్‌చెరు నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సపనాదేవ్ నివాసానికి ఎమ్మెల్యే సోమవారం మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పై నమ్మకంతో టీటీడీపీ మాజీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర నాయకులు సపనాదేవ్‌లు బీఆర్ఎస్‌లో చేయడం ఎంతో సంతోషకరమన్నారు. వారి అనుభవం పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎంతగానో సహకరిస్తుందన్నారు. మాజీ ఎంపీపీ సపనాదేవ్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని దశాబ్ద కాలంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హ్యాట్రిక్ విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, నర్రా బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పిడి రవి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని సుభాష్‌గంజ్ వ్యాపారస్తుడు ముప్పిడి సుభాష్ చందర్ గుప్తా సతీమణి కళావతి మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు సుభాష్ గంజ్‌లోని వారి గృహానికి వెళ్లి పార్థివదేవానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు ముప్పిడి రవి, వారి కుటుంబాన్ని పరామర్శించి.. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు మాజీ మున్సిపల్ చైర్మెన్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు నామారవి కిరణ్, సతీష్, బండమీద శీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ, కుమారుడు విక్రమ్‌రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మూడోసారి విజయం సాధిస్తే గుమ్మడిదల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోనే గుమ్మడిదల మండలాన్ని ప్రథమంగా నిలపడానికి శాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు ఎన్నో వచ్చినప్పటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న పనులు మిగిలిపోతే.. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మిగతా పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు మహమ్మద్ హుస్సేన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట : జోగిపేటలోని 1,2,20 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు సోమ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ ఆధ్వర్యంలో ఓటర్లను కలిసి.. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, కౌన్సిలర్ చందర్, బీఆర్ఎస్ నాయకులుశివ శేఖర్, వెంకటేశం, శ్రీకాంత్, శ్రీధర్, లక్ష్మణ్, .గోపి, ఖాజా పాషా, రవీందర్ గౌడ్, నవీన్ , తుపాకుల సునీల్ కుమార్, అనిల్,.గోరీ, హర్పుత్, ఫైజల్, శంకర్, మహేష్ యాదవ్, ఖలీల్, షకీల్, రఫిక్, విజయ్, సాయికుమార్, సంతోష్, రవి పాల్గొన్నారు.

బీఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాష్ రాథోడ్ నామినేషన్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకాష్ రాథోడ్ సోమవారం నామినేషన్ వేశారు. అంతకుముందు నారాయణఖేడ్‌లో భారీ ర్యాలీ నిర్వహించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రవీందర్

నవతెలంగాణ-వట్‌పల్లి



కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని పల్వట్ల గ్రామానికి చెందిన కొల్లూరి రవి అలియాస్ కళ్యాణ్ నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ సూచనలతో ఆయన కూతురు త్రిష నియామక పత్రాన్ని సోమవారం రవికి అందజేశారు. కాగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన దామోదర రాజన ర్సింహకు, ఆయన కూతురు త్రిషకు, మండలపార్టీ పెద్దలకు, నియా మకానికి సహకరించిన నాయకులకు, పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ.. పార్టీ నిర్ణయించే విధానాలకు కట్టుబడి ఉంటానన్నారు.

రాళ్లకత్వలో డోల్ దెబ్బతో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్‌లు గొల్ల కురుమల డోలు దెబ్బతో వినూత్న రీతిలో సోమవారం ప్రచారం చేపట్టారు. మరో మారు గూడెం మహిపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో హట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్, యువ నేత ఆది రామకృష్ణ, సోలక్‌పల్లి పీఏసీఎస్ చైర్మెన్ నల్లగండ్ల గోపాల్ రెడ్డి ,ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేందర్, మాజీ సర్పంచ్ పాండు అంజి గౌడ్, కుమార్ యాదవ్ , సాయి గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పై నజర్..

నవతెలంగాణ-మెదక్

మద్యం నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై నజర్ వేయడంతో పాటు కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సోమవారం తెలిపారు. సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో మద్యం అక్రమ నిల్వల పై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. డిపార్ట్మెంట్ టోల్-ఫ్రీ నంబర్ 18004252523 ఎక్సైజ్ కంట్రోల్ రూమ్ మెదక్ 9441401084, 8712658903 నంబర్లకు ప్రజలు సంప్రదించాలని సూచించారు. 24 గంటల్లో ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని పేర్కొన్నారు.

నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థుల ఖర్చులను లెక్కల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సాపూర్



సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటి నుంచి లెక్కల్లోకి తీసుకోవాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో కార్యాలయాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఎన్నికల అధికారులకు ఎన్నికల విషయమై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి కొత్త బ్యాంక్ అకౌంట్ తెరవాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో తనిఖీలలో భాగంగా నగదు జప్తి చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జప్తి చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-హవేలీఘనపూర్

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. మండలంలో సోమవారం పోచమ్మ రాల్ తాండ, పోచమ్మ రాల్, జక్కన్నపేట్, ముత్తాయిపల్లి, భూపతిపూర్ తండా, భూపతిపూర్, శాలిపేట్, హవేలీ ఘనపూర్, చౌట్లపల్లి గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోచమ్మరల్ తండా, దూప్ సింగ్ తండా, కప్పురాయపల్లి, మద్దులువాయి గ్రామాల నుంచి సుమారు 100కు పైగా బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతురావు ఎమ్మెల్యే గతంలో చేసిన అభివృద్ధి ఇప్పటికీ గ్రామాల్లో చేసిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి కి ఓటేస్తే 10 సంవత్సరాలు వెనక్కు వెళ్తామన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే ఆరు పథకాల గ్యారంటీ హామీలతో అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గుర్తించి ఓటెయ్యాలని, ఇచ్చిన మాట మీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. అభివృద్ధి సంక్షేమం పేరిట తెలంగాణను నిలువు దోపిడీ చేశారని, ప్రభుత్వ ఉద్యోగాలు లేక యువత అల్లాడుతున్నారన్నారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ పేరిట గతంలో కూడా దేవాలయాలకు, బడులకు సహాయాలు అందించామని, మెదక్ నియోజకవర్గానికి తమ వంతు సహాయం అందిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, దమ్ము వెంకన్న, కిషన్ గౌడ్, మోల్ సాబ్, అక్బర్, నాగిరెడ్డి, చిట్యాల శ్రీనివాస్, వెంకట్ రాములు, డాక్టర్ రాములు, మాజీ ఎంపీటీసీ రాములు, పరశురామ్ గౌడ్, రమేష్, సిరిమల్లె శ్రీనివాస్, లెంక రాజు, రమేష్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆయా గ్రామాల మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుట్టలను మాయం చేస్తున్న మట్టి మాఫియా!

- అక్రమంగా సాగుతున్న తవ్వకాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార్లు?

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మునిగిడిపల్లిలో మట్టి మాఫియా అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వారి ఆగడాలు 'మూడు పువ్వులు ఆరు కాయలు' అన్న చందాగా సాగుతున్నది. ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరిగి.. గుట్టలు మాయమవుతున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమంగా మట్టిని రవాణా చేస్తూ జేబులు నింపుకుంటున్నారని మండి పడ్డారు. రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తున్నా వారిని అడ్డుక నే నాథుడే కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

సీఎం హెలీకాప్టర్‌లో సాంకేతిక సమస్య

- అక్కడికక్కడే అత్యవసర ల్యాండింగ్
- ఎర్రవెల్లి నుంచి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు వెళ్లబోతుండగా ఘటన
- మరో హెలికాప్టర్‌ను తీసుకువచ్చిన అధికారులు



నవతెలంగాణ-మర్కుక్, జగదేవ్‌పూర్

మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన కోసం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి హెలికాప్టర్‌లో సీఎం కేసీఆర్ బయల్దేరే క్రమంలో.. హెలీకాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తింది. గమనించిన పైలెట్ అకడి హెలీ ప్యాడ్‌లోనే తిరిగి హెలికాప్టర్‌ను ల్యాండ్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర, జోగులాంబ గద్వాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వెళ్లాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు హెలికాప్టర్‌లో సీఎం బయలుదేరారు. అయితే హెలికాప్టర్ టేక్ ఆఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక సమస్య తలెత్తడంతో.. వెంటనే గుర్తించిన పైలెట్ హెలికాప్టర్‌ను తిరిగి వ్యవసాయ క్షేత్రంలోని హెలిప్యాడ్ వద్ద అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. దాంతో అధికారులు మరో హెలికాప్టర్ తీసుకురావడంతో.. సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్రకు బయలుదేరి వెళ్లారు.

కష్టసుఖాల్లో అందుబాటులో ఉంటా

నవతెలంగాణ-జోగిపేట



'అందోల్ ప్రజలకు కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా' అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశానని.. మరోమారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అందోల్ మండల పరిధిలోని డాకూర్, కొడేకల్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. గతంలో రైతుల పరిస్థితి ఎలా ఉండేదని ఇపుడు ఎలా మార్పు వచ్చిందన్నారు. గత కాంగ్రెస్ పాలకులు ప్రజలను పట్టించుకోలేదన్నారు. డాకూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూములు పంపిణీ చేశామని, మిగిలిన వారికి గృహలక్ష్మి పథకం ఇస్తామన్నారు. రేషన్ కార్డుపై పేదలందరికీ సన్నబియ్యం ఇవ్వబోతున్నామన్నారు. మహిళలకు నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసైన్మెంట్ భూములు అన్నిటికీ పట్టాలిస్తామన్నారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదని, వారి మాటలు నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు అమలు కాకపోతే నన్ను ప్రశ్నించండి అని ప్రజలకు స్పష్టం చేశారు. దళిత బంధు పథకం పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని వాటిని నమ్మకూడదన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కొడకల గ్రామ సర్పంచ్ పద్మ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ సంగారెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేసి.. జహీరాబాద్‌ను కాపాడుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

'కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి.. హరీశ్‌రావు కబంధహస్తాల నుంచి జహీరాబాద్‌ను కాపాడుకోవాలి' అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ ప్రజలు అమాయకపు ఎమ్మెల్యేను గెలిపించడంతో ఇక్కడ ఏ పని జరగలన్నా.. హరీశ్‌రావు అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. 'వస్తున్నా.. మీ కోసం'కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పట్టణంలో చంద్రశేఖర్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బంగారు తునకలాంటి జహీరాబాద్‌ను హరీశ్‌రావు, కేటీఆర్, కేసీఆర్‌లు పంచుకొని.. ఇక్కడి నిధులు మళ్లించుకుపోతు న్నారని ఆరోపించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకుండా పన్నుల రూపంలో వచ్చిన నిధులను హరీశ్‌రావు సిద్దిపేటకు తరలించుకు పోతున్నారని విమర్శించారు. అయినప్పటికీ ఇక్కడి ఎమ్మెల్యే అడగడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామ న్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రజలు తండోపతండా లుగా వస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉజ్వల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నరసింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డబ్బులకు, మందు బాటిళ్లకు ఓటు అమ్ముకోకండి

నవతెలంగాణ-కొండాపూర్



ఓటు హక్కు ఎంతో గొప్పదని.. డబ్బులకు, మందు బాటిళ్లకు ఆశపడి ఆ ఓటును అమ్ముకోవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్‌రెడ్డి, నాయకురాలు జయరెడ్డి అన్నారు.ప్రజా దీవెన యాత్రలో భాగంగా మండలంలోని మల్లేపల్లి, చర్ల గోపులారం, తెర్పోల్, ఎదురుగూడెం గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఏం అభివృద్ధి చేశాయని జగ్గారెడ్డిపై విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ తెచ్చింది జగ్గారెడ్డి కాదా అని ప్రశ్నించారు. గత 20 ఏండ్లుగా గెలిచినా, ఓడినా ప్రజాక్షేత్రంలో ఉంటున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ఓటు వేస్తే.. ఉన్న ప్రభుత్వ భూమిని పూర్తిగా బీఆర్ఎస్ లాక్కుంటుందన్నారు. అలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వై.ప్రభు, ఎంపీపీ మనోజ్ రెడ్డి, కొండాపూర్ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, మండల పార్టీ యువజన అధ్యక్షులు సునీల్‌శ్రీకాంత్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మమత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి

నవతెలంగాణ-రాయికోడ్

రాష్ట్ర మైనార్టీ నాయకుడు, రాయికోడ్ మండలం సింగీతం గ్రామానికి చెందిన సుల్తాన్ కాంగ్రెస్ పార్టీని వీడి.. రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని మైనార్టీ సోదరులను అందరినీ ఒక తాటికి పైకి తెచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ గెలుపునకు కృషి చేస్తానని సుల్తాన్ అన్నారు. ఆయన వెంట నరసింగ్‌రావు, తుల్జయ్య, మోయిన్ మండలంలోని మైనార్టీ నాయ కులు యూసుఫ్ పటేల్, షరీఫ్ పటేల్, విఠల్, రాజు, యాదుల్, మొజీబ్, మస్తాన్, నజీర్ సాబ్, అలీ, అస్లాం, మంజూర్ సాబ్ తదితరులున్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో చిట్కుల్‌కు చెందిన 200 మంది యువకులు సోమవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీనాయకులు దస్తగిరి హనుమంతు, రవి యాదయ్య, వెంకటేష్, ముత్తంగి గ్రామ పరిధిలోని డిఎన్ కాలనీకి చెందిన కాలనీవాసులు, పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు రాకేష్ తదితరులు తమ బృందాలతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రూ.9 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ మూడోసారి బీఆర్ఎస్‌కు సంపూర్ణ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. తన చిన్నతనంలో పటాన్‌చెరు పట్టణంలో కాంగ్రెస్ జెండా తప్పా ఇతర పార్టీల జెండాలు కట్టే వారు ఉండేవారు కాదని.. కానీ నేడు బీఆర్ఎస్ పార్టీ జెండా తప్పా.. ఏ ఇతర పార్టీల జెండాలు కట్టట్లే గుర్తు చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని.. కాబట్టి మరోమారు ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, చిట్కుల్ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నర్రా భిక్షపతి, మాణిక్య ప్రభు, శ్రీధర్ చారి, మేరాజ్ ఖాన్, అంజనేయులు, దుర్గయ్య, వెంకటేష్, భుజంగం, వీరస్వామి, మెరాజ్ ఖాన్, సందీప్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా అలిగే ప్రవీణ్ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అలిగే ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎన్నికల అబ్జర్వర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేసినట్టు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు రెండు నామినేషన్‌లు దాఖలు అయ్యాయి.

ఎన్నికల ప్రచారమంటేనే జంకుతున్న బీఆర్‌స్ నాయకులు

- కేసీఆర్ సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల మధ్య కుదరని సయోధ్య
- దళితబంధు సెగ బీఆర్ఎస్ కొంపముంచనుందా?
- బీసీల ఓట్లు బీజేపీకి పడనున్నాయా?
- పార్టీ కిందిస్థాయి నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తి

నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో ప్రచారమంటే జంకుతున్న పరిస్థితి నెలకొంది. ప్రజల వద్దకు పోవడానికి మండల, జిల్లా స్థాయి నాయకులు ఆలోచిస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయామమని ఆలోచిస్తున్నారా? లేక ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేమని ముఖం చాటేస్తున్నారా? దళితబంధు కొట్లాట మళ్లీ ముందుకు వస్తోందా అని అనుకుంటున్నారా? మొదటిరోజు కొండపోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జంగం రెడ్డిపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. మర్నాడు పక్క గ్రామాల్లో ప్రచారం నిర్వహించాల్సి ఉండగా నాయకుల మధ్య సయోధ్య లేకపోవడంతో వేరే గ్రామాలకు వెళ్తామని అడిగారు. మునిగడప గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా



మిగిలిన గ్రామాల్లో పూర్తిస్థాయిలో ప్రచారాన్ని నిర్వహించలేకపోతున్నారని పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు.

దడపుట్టిస్తున్న దళిత బంధు

మండలంలోని ఆయా గ్రామాల్లో కొద్ది రోజుల క్రితం దళిత బంధు సంబంధించిన గొడవలు తారాస్థాయికి చేరాయి. లబ్దిదారులను ఇష్టం వచ్చినట్లు ఎంపిక చేశారని ఆరోపిస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్నవారికి దళిత బంధు రాశారని రోడ్డెక్కి దళితులు నిరసన చేపట్టారు. సిద్దిపేట కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. దళితబంధు లబ్దిదారుల ఎంపికలో కొందరు నాయకుల తీరు పార్టీకి తీరని నష్టాన్ని తెచ్చిపెట్టిందని పేర్కొంటున్నారు.

రెండు వర్గాలుగా నాయకులు

మండల స్థాయి నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి కార్యకర్తలను సమన్వయం చేయలేకపోతున్నారు. నాయకుల గొడవలే ఓటర్లను ఆలోచించే విధంగా చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. నాయకుల అభిప్రాయభేదాలు పార్టీకి తీరని నష్టం చేకూర్చేలా ఉందని చెప్పుకుంటున్నారు. నాయకులను కార్యకర్తలను పట్టించుకోవడం లేదని కొంతమంది మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు గందరగోళానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రచారానికి వెళ్లే సమయంలో గొడవలకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారికి సమాచారాన్ని అందించకుండా ప్రచారానికి వెళ్తున్నట్టు కొందరు ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు నాయకులు వాపోతున్నారు. బీజేపీలో బీసీ వ్యక్తి ఎమ్మెల్యే బరిలో నిలబడడం రాష్ట్రంలో బీఆర్ఎస్‌లో సరైన న్యాయం జరగడం లేదంటూ బీసీలంతా ఏకమై బీజేపీ వైపు చూస్తున్నట్టు కనిపిస్తోంది.

జగదేవపూర్ ఇంచార్జ్‌గా రాధాకృష్ణ శర్మ

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ ఎన్నికల ఇంచార్జ్‌గా జగదేవపూర్ వచ్చారు. నాయకులను బుజ్జగిస్తూ తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందర్నీ భాగస్వామ్యం చేయడానికి కృషి చేస్తున్నారు.

బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినందుకు మండల పార్టీ అధ్యక్షులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రఘునందన్ రావును మళ్ళీ గెలిపించాలి



నవతెలంగాణ-తొగుట

రఘునందన్ రావును మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం కోరారు. సోమవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో రఘునందన్ రావును ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నరసింహులు, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాద వ్, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు మురళి, మండల ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ గౌడ్, భూత్ అధ్యక్షులు సింధు మహేష్, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ :హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని అన్నారు. సోమవారం పొట్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేని గెలిపించుకుం దామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపీపీ లగావత్ మానస, మండల బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ శ్యామ్ సుందర్‌గౌడ్, శంకర్, ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ చుక్క శ్రీనివాస్, వెంకటస్వామి, రవి పాల్గొన్నారు.

కేసిఆర్‌తోనే అభ్యున్నతి సాధ్యం

నవతెలంగాణ-వర్గల్

మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సీఎం కేసీఆర్‌కు మద్దతుగా సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఇందులో భాగంగానే శాకారం, సీతారాంపల్లి గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి , జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, మండల పార్టీ వైస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కేసీఆర్‌తోనే సాధ్యపడుతుందని, గజ్వేల్ నుంచి ఆయనను గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. ముఖ్యంగా సౌభాగ్యలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల రూ 3 వేల అందజేత, ఆసరా పెన్షన్లు రూ.5016 కు పెంపు, రైతుబంధు సాయం రూ.16 వేలకు పెంపు, దివ్యాంగుల పెన్షన్ రూ.6016కు పెంపు, రూ 5 లక్షలతో కేసీఆర్ భీమా, అన్నపూర్ణ



పథకంతో సన్నబియ్యం పంపిణీ , రూ.400 లకే వంట గ్యాస్ సిలిండర్ అందజేత, మహిళా సమాఖ్యలకు సొంత భవనాల నిర్మాణం పథకాలను వర్తింపజేయనున్నట్లు వివరించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య జానీ, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ రాఘవరెడ్డి, ఉప సర్పంచులు భాస్కర్ గౌడ్, జయపాల్ రెడ్డి, నేతలు పడిగే రాజు, మురళి గౌడ్, డాక్టర్ గణేష్, లింగ నాగరాజు పాల్గొన్నారు

కేసీఆర్ గెలుపే లక్ష్యం

ముదిరాజ్ ప్రజా ప్రతినిధుల ఏకగ్రీవ తీర్మానం

నవ తెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ గెలుపే లక్ష్యంగా ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు , మండలాల బాధ్యులు పనిచేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సోమవారం గౌరారం శివారులో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు సమావేశమై ముదిరాజ్ ప్రజాప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ఇబ్బందులను చర్చించామన్నారు. ముదిరాజ్ ప్రజాప్రతినిధులు ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇస్తారని, ఎవరి చెప్పు చేతల్లో పని చేయరని, కష్టసుఖాలలో తాను భాగస్వామి అవుతానని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చినట్లు కొట్టాల యాదగిరి తెలిపారు. ముదిరాజుల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేస్తూ ఇప్పటికే సుమారు రూ 1000 కోట్ల విలువగల వివిధ పనులు, స్థలాలు , నిధులు మంజూరీ



చేశారన్నారు. అయితే సమయానుకూలంగా ఎన్నికలలోపు వీలైతే ముదిరాజు ప్రజా ప్రతినిధులతో సీఎం కేసీఆర్ ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌ను లక్ష మెజారిటీకి తగ్గకుండా లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపీటీసీలు గొడుగు స్వామి, హరిబాబు, ఆంజనేయులు సర్పంచులు నీల మల్లేశం, తీగుళ్ల సత్యం, రాములు, నారాయణ, నీల కనకయ్య, మల్లేశం, మహిపాల్, శ్రీపతి రవి, బిక్షపతి, నాగరాజు, గణేష్, కనకయ్య, రమేష్, పోచయ్య, బాలేష్, సత్యనారాయణ, రామచంద్రం, పాండు పోచయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని రాంపూర్ హనుమాన్ దేవాలయంలో మెదక్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ పూజలు చేశారు. అనంతరం నగరం, నందగోకుల్, చల్మెడ, నందిగామ, నిజాంపేట గ్రామాలలో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. డప్పు సప్పులతో డోలు దెబ్బతో పూలహారలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. వివిధ గ్రామాలకు చెందిన యువకులు నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, బీజేపీలో చేరారు. బీజేపీ జిందాబాద్ పంజా విజయ్ కుమార్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీటీసీ గా మండల సమస్యలపై జిల్లా పరిషత్‌లో అధికారులను నిలదీయడం జరిగిందన్నారు. ఈసారి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని ఇంటికి సాగనంపాలన్నారు. పది సంవత్సరాలలో కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, అధికార ప్రతినిధి శ్రీనివాస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, రామాయంపేట ఇన్చార్జి తీగల శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, జాల పోచయ్య గరుగుల శ్రీనివాస్ , చంద్రశేఖర్ చేరివిరాల , వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ ఉపసర్పంచ్‌లు



నవతెలంగాణ- చేగుంట

చేగుంట ఉమ్మడి మండలంలోని పోతాంశెట్టిపల్లి, కసాన్పల్లి, నడిమి తండా, చెట్ల తిమ్మాయిపల్లి, పులిగుట్ట తండా, గ్రామాలలో సోమవారం బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఉపసర్పంచ్ మిట్టపల్లి సురేఖ ఎల్లేష్, మక్క రాజుపేట ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మి శంకర్ గౌడ్ , అనంతసాగర్ ఉపసర్పంచ్ పద్మారావులు ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ దుబ్బాకలో బీజేపీ గెలుస్తుందన్నారు. అనంతరం చందాయిపేట గ్రామంలో దుర్గమ్మ ఉత్సవాలలో భాగంగా ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంగళరావు, కర్ణం పాండు, చేగుంట మండల అధ్యక్షుడు భూపాల్, ఓబీసీ నాయకులు కరణం గణేష్, బీజేవైఎం అధ్యక్షులు శేఖర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా చేరికలు

మండలంలో వేడెక్కిన రాజకీయ సమీకరణాలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఆయా పార్టీల శ్రేణుల చేరికలు పోటాపోటిగా కొనసాగుతున్నాయి. దీంతో మండలంలో రాజకీయ సమీకరణాలు వేడెక్కి రోజురోజుకు పరిస్థితులు ఆసక్తి రేపుతున్నాయి. పార్టీల శ్రేణులు నిన్నోక పార్టీలో చేరడం, నేడోక పార్టీలో చేరడం, ఒపు మరో పార్టీలో చేరకుండా ఉంటారా? అనే సందేహలు అయా రాజకీయ పార్టీల నాయకుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని వినికిడి. మండలంలోని ఒక గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు అదివారం ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మండలంలోని ఒక గ్రామంలో గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌లో చేరిన కొందరు ఎమ్మెల్యే రసమయి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఒక్కరోజులోనే పలువురు పార్టీ కండువాలను మార్చుకున్న వైనంతో అయా రాజకీయ పార్టీల నాయకుల్లో అందోళన మొదలైందని పలువురు చర్చించుకుంటున్నారు. పార్టీలో పలువురిని చేర్చుకోవడం ఒక ఎత్తయితే, వారిని రేపు మరో పార్టీలోకి వేళ్లి కండువాలు మార్చుకోకుండా కంటికి రెప్పల కాపాడుకోవడం అయా పార్టీల నాయకులకు తలకు మించిన భారంగా మారుతోందనే అపోహలు వినిపిస్తున్నాయి. ఎదిఎమైనా శాసనసభ ఎన్నికలు మండలంలోని అయా పార్టీల నాయకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో అయా పార్టీల్లో జోరుగా సాగుతున్న చేరికలు మండలంలో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాయి.

ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా హరిబాబు

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్,మనోహరాబాద్



మనోహరాబాద్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా తప్పెట హరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మనోహంబాద్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం అత్యవసర సమావేశంలో గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కర్రోల్ల నుల్లూరు, మర్కంటి రమేష్, కోశాధికారిగా మర్కంటి నాగరాజు, సలహాదారులుగా తూం మల్లేష్, కర్రోల్ల శ్రీనివాస్, అర్కల బాలేష్, గుండ్ల నర్సింలు, అర్కల పోచాలు, నాయకుని యాదయ్య, తప్పెట నర్సింలు, సభ్యులుగా తూం శేఖర్, మర్కంటి మహేష్, బండారి దుర్గేష్, చిన్న మహేష్, నాగులు, అశోక్, నాయకుని కిట్టు, బాలేష్, గుండ్ల మల్లేష్, నిమ్మకాయల రాజు, అర్కల పెద్ద స్వామి, నాయకుని అమర్నా థ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు.

దుర్గమ్మ ఉత్సవాలలో భక్తులకు అన్నదానం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయ్ పేట గ్రామంలో సోమవారం దుర్గ మాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూజలు, రంగాలు, పోతరాజుల గావులు, అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాలను నిర్వహించారు. చేగుంట పట్టణానికి చెందిన సంద్రుగు సతీష్ అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. అమ్మవారి దయ, కృపా కటాక్షం ఎల్లవేళలా సంద్రుగు సతీష్ కుటుంబానికి కలగాలని, భక్తులు ఆశీర్వదించారు.



రఘునందన్ రావు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-దుబ్బాక

ఎమ్మెల్యే రఘునందన్ రావు క్షమాపణ చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మహిళా కౌన్సిలర్లపై ఎమ్మెల్యే రఘునందన్ రావు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళా కౌన్సిలర్లను గుండాలతో పోల్చడం ఎమ్మెల్యేకు తగదన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, ఆస సులోచన,లొంక రాజవ్వ పులిగారి కల్పన,ఆస యాదగిరి,ఇల్లందుల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఆస స్వామి, బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్, నాయకులు గన్నె భూమిరెడ్డి, నందాల శ్రీకాంత్, దొమ్మట భూపాల్ పాల్గొన్నారు.

అసౌకర్యాల మధ్య హుస్నాబాద్ ఆర్ఓ కార్యాలయం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఎన్నికల రిటర్నింగ్ ఎన్నికల అధికారి కార్యాలయం అసౌకర్యాలకు నిలయంగా మారింది. ఈనెల మూడో తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. నామినేషన్ వేసే అభ్యర్థులు, వారి మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఆర్ఓ కార్యాలయం వద్దకు నిత్యం వస్తున్నారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులకు, ప్రతిపాదకులకు, పార్టీ నాయకులకు కనీస ఏర్పాట్లు చేయక పోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ పత్రాలు రాసుకునేందుకు చెట్లు, బండలు వాహనాలపై కూర్చొని రాసుకోవాల్సి వస్తుంది. నామినేషన్ వేసే వారికోసం కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో కనీసం టెంట్లు కుర్చీలు వేయకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐఓసీ కార్యాలయానికి వచ్చిన వారికి సకల ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రాజకీయ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నామినేషన్ వేసేందుకు వచ్చిన ఇండిపెండెంట్ అభ్యర్థి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, యుసిసిఆర్ఎంఎల్ అభ్యర్థి సమ్మయ్యలు ఆర్ఓ కార్యాలయం వద్ద సౌకర్యాలు లేకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్ఓ కార్యాలయంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

బంగారు తెలంగాణ కాదు.. బార్ల తెలంగాణ



నవతెలంగాణ-రాయపోల్

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని తమ పాలనలో బంగారు తెలంగాణ చేస్తామని అధికారంలోకి వచ్చారని, బంగారు తెలంగాణ కాదు కానీ బార్ల తెలంగాణ చేశారని దుబ్బాక నియోజకవర్గ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం వీరారెడ్డి పల్లి, వడ్డేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను, దళిత బంధు ఇస్తామని దళితులను మోసం చేశారన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే 3 ఏళ్లు గడవక ముందే పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్ర ప్రజలు ఒక్కొక్కరి మీద రూ. లక్షా 50 వేల అప్పు చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్నో హామీలను ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని, దుబ్బాక ప్రజల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశానన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట గౌడ్, ఎన్నికల ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్ర, బీజపి నాయకులు రాజాగౌడ్, మన్నే ఆంజనేయులు, సత్యపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు, ఉపసర్పంచ్ తూర్పు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ స్వామి, తిరుపతి రెడ్డి, నీల స్వామి, ప్రభాకర్ రెడ్డి, సమరేందర్ రెడ్డి, కృష్ణ, వెంకట్ గౌడ్, ఉప్పరి రాజు, స్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా తీర్మానం

నవతెలంగాణ-జగదేవపూర్



మండలం పరిధిలోని కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎన్నికల ఇన్చార్జ్ రాధాకృష్ణశర్మలు పాల్గొని ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి భూసమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పరిశీలించి సమస్యను పరిష్కరించారన్నారు. సుమారు గత 50 సంవత్సరాలు నుంచి ఉన్నటువంటి సమస్యను సులభతరం చేసి నేడు రైతులందరికీ ఓఆర్‌సీ అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చేరిన కొంత మంది నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పనగట్ల శ్రీనివాస్ గౌడ్ ,మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవితా శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, వార్డు సభ్యులు స్థానిక నాయకులు రాజు, కనకయ్య, బలరాంరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, తదితరులున్నారు.

సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి సూచించారు. సోమవారం తూప్రాన్ మండలం వెంకటాయిపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెల్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణగౌడ్, నాయకులు గడ్డి వెంకటేష్‌యాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు హైమద్, మల్లారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- చేగుంట



పట్టణ కేంద్రంలోని భక్కోళ్ల అంజయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి, డైరెక్టర్ అయిత రఘురాములు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులు వరమ్మ, మహేష్,స్వర్ణలకు రూ,4000 ఆర్థిక సహాయం నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, సత్తయ్య, కుమార్, పోశయ్య, శంకర్, యాదగిరి, లింగం, శీను, బాబు, శీను తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకోండి

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని కపూర్‌నాయక్ తండా గ్రామస్తులు యధావిధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మార్వో సంజీవ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నందారం గ్రామ శివారులోని సర్వేనెంబర్ (288)ఉండగా, అందులో నుంచి(241) నంబర్లను ప్రభుత్వం సీలింగ్ భూముల సమస్యను క్లియర్ చేసామన్నారు. అట్టి సీలింగ్ భూముల విస్తీర్ణం 932.41 ఎకరా లు ఉన్నదని, ఆ భూమిని 324 నుంచి పంపిణీ చేశామన్నారు. అట్టి సీలింగ్ సర్వే నంబర్లను ధరణి పోర్టల్ నందు నిషేధిత జాబి తాలో నమో దు చేసినందున ప్రజా విక్రయాలకు వీలుప డదని గ్రామస్తుల ఆధ్వర్యంలో తెలియ ఎజేశారు. గ్రామస్తులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మార్వో సంజీవ్ కుమార్ తెలిపారు.



కేసీఆర్ అంటేనే అభివృద్ధికి ఒక సూచిక

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్(మనోహరాబాద్)

కేసీఆర్ అంటేనే అభివృద్ధికి ఒక సూచికలాంటిదని రాష్ట్ర ఆర్టీఐ కమీషనర్, సీఎం కేసీఆర్ సేవాదళం రాష్ట్ర అధ్యక్షులు అమీర్ పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఇలాంటి విజన్ ఉన్న నాయకుడు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గంలో ఉన్న ప్రజలు అదృష్టవంతులన్నారు. కేసీఆర్ సంక్షేమ ఫలాలను ప్రజల ఇంటి గడప వద్దకు తీసకువచ్చి ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ప్రదాన కారద్యదర్శి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జీవీద్ పాషా, నాయకులు ఇమాంపురం వెంకటగౌడ్, రమేష్‌గౌడ్, నవీన్ పంతులు, మహేందర్, రాహుల్‌రెడ్డి, డాక్టర్ బాలేష్, ఐలయ్య యాదవ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలంలోని బి కొండాపూర్ గ్రామంలో ఇటీవల కారింగుల పర్శరాములు మరణించాడు. స్థానిక సర్పంచ్ దోశల బాలనర్సు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, నర్సింలు, స్వామి, నాగరాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.